# సత్యవాక్కు

## క్రైస్తవ మాస పత్రిక

## THE WORD OF TRUTH

# మీకొక సదవకాశము!

క్రీస్తు సంఘములు సమర్పించుచున్న "సత్యవాణి" యను రేడియో కార్యక్రమముద్వారా లక్షలాది ప్రజలు గొప్ప ఆత్మీయ మేలులను పొంది యున్నారు. మరికొందరు మేము ప్రచురించిన తెలుగు పుస్తకములద్వారా మేలు పొంది యున్నారు.

మీరు బైబిలు సత్యములను సులువుగా గ్రహించు నిమిత్తము మేము ముద్రించిన సత్యవాణి రేడియో ప్రసంగములు, తదితర పుస్తకములు 25 రకములు మావద్ద ఉన్నవి. అవియేగాక రాబోవు రెండు సంవత్సరములలోను సత్యవాక్కు మాసపత్రికను మీరు క్రమముగా పొందవలెనంటే ఈ దిగువ చిరునామాకు రూ. 15/- లు మాత్రము పోస్టేజీ ఖర్చులకు పంపించి మీ పేరు నమోదు చేయించుకొనండి! మీ యింటిలో ఒక మినీ క్రైస్తవ గ్రంథాలయాన్ని తెరవండి!!

**SATYA VANI**
(P.O. Box 80) Seshagiri Rao St.
KAKINADA-533 004

గమనిక :- మీరు M.O. పంపునప్పుడు, మాకు ఉత్తరములు వ్రాయునప్పుడు, మీ అడ్రసులో మార్పు కలిగినప్పుడు మీ సత్యవాక్కు నంబరును మాకు తెలియజేయండి. ఇది అత్యవసరం!!

రాజన్ ప్రెస్, కాకినాడ.

# సత్యవాక్కు

## THE WORD OF TRUTH

**P.O. Box 80, KAKINADA, A.P. 533 001**

Editor : J. C. CHOATE

Managing Editor : JOSHUA GOOTAM

Pleading for Restoration of First Century Christianity

సంచిక 12    జూలై 1988    సంపుటి 8

# సంపాదకీయము

## క్రీస్తు వచ్చునపుడు ఆయన భూమిమీద విశ్వాసము కనుగొనునా?

*(Will Christ find faith on the earth when he Comes?)*

ఒకానొక సందర్భములో యేసుక్రీస్తు యిట్లు ప్రశ్నించెను: "అయినను మనుష్య కుమారుడు వచ్చునపుడు ఆయన భూమిమీద విశ్వాసము కనుగొనునా?" (లూకా 18:8). ఇదియొక జ్ఞానయుక్తమైన ప్రశ్న కావున లేఖనార్థముగా ఈ సందర్భములో జవాబు నీయుటకు యత్నించుదము.

ఈ లోకము దుష్టత్వముతోను, మతశాఖల తప్పుడు సిద్ధాంతములతోను నిండియున్నందున తన ఆగమనములో యేసుక్రీస్తు ఎవరైనా విశ్వాసులను కనుగొనునా యని మనము ఆశ్చర్యపడుదుము. విశ్వాసము లేకుండుటవలన ఆయన ఆగమనము నిలచిపోవునా? లేదా,

ఆయన పక్షముగా నుండువారు లేకపోవుట యనునది యెంతమాత్రి మును కాదు గాని ఆయన తరపున నుండువారి సంఖ్య చాలా స్వల్ప ముగా యున్నందునను సమస్తము యథావిధిగా నుండుటవలన క్రీస్తు వాటిని సహింపలేకపోవును. సొదొమ, గొమొర్రాలు బహు దుష్టులై నందువలనను, వారిలో కనీసము పదిమంది నీతిమంతులుగూడ లేనందు వలన వారిని నాశనము చేయవలెనని దేవుడు నిర్ణయించినాడు (ఆది 18, 19 అధ్యాయములు).

అనేకులు ప్రభువు రాకడ విషయములో భిన్నాభిప్రాయములు వ్యక్తపరచుట మనకు బాగుగా తెలియును. బైబిలు బోధింపని అనేక విషయములను వారు వ్యక్తపరచుదురు. గనుక అట్టి విధమైన పోరబా టును మనము చేయనవసరము లేదు. ఈ సమయములో ఆయన రాకడను గూర్చిన కొన్ని సంగతులను ఎరిగినవారమై వాటిలో కొన్ని టిని పరిశీలింపవలెనని కోరుచున్నాను.

మొదటిగా, యేసుక్రీస్తు మరల రాబోవుచున్నాడు. నేను మరల వచ్చెదనని ఆయన వాగ్దానముచేసి యున్నాడు. నేను వెళ్ళినచో తిరిగి వత్తునని యేసు చెప్పెను (యోహాను 14:1-3). ఆయన వెడలిపోయెనని మనకు తెలియును. ఆయన వాగ్దానమును ఆధారము చేసుకొని దాని యందు మనకు నమ్మిక యున్నందున ఆయన మరల వచ్చునను విశ్వా సము మనకు గలదు. క్రీస్తు మరల వచ్చునను సత్యమును అనేక లేఖ నములు ధృవపరచుచున్నవి.

రెండవదిగా, ఆయన తిరిగి వచ్చునను వాగ్దానము మనకున్న ప్పటికి ఈ ధరణిపై తన పాదమును మోపునను సూచన యేదియు లేదు. లూకా 18:8 ప్రకారము ఆయన వచ్చునపుడు భూమిమీద విశ్వాసమును కనుగొనునా యను ప్రశ్నకు సంబంధించినంతవరకు గూడ యోచించినచో ఆయన భూమిమీద పాదమును మోపునని

దాని భావము కాదు. యేసుక్రీస్తు భూమిమీదకు తిప్ప, ఆయన నిజముగ వచ్చునని మనము గ్రహింపవలెను. పరలోకపు తండ్రి యొద్దకు యేసుక్రీస్తు ఆరోహణమైన తరువాత తెల్లని వస్త్రములు ధరించుకొనిన ఇరువురు మనుష్యులు వారియొద్ద నిలిచి "గలిలయ మనుష్యులారా, మీరెందుకు నిలిచి ఆకాశము వైపు చూచుచున్నారు? మీ యొద్దనుండి పరలోకమునకు చేర్చుకొనబడిన యీ యేసే, ఏరీతిగా పరలోకమునకు వెళ్ళుట మీరు చూచితిరో ఆరీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పిరి" (అ.కా. 1:11). ఆయన భూమిపైకి తిరిగి వచ్చునను భావము యీ మాటలయందు లేదుగాని, ఆయన ఏరీతిగా వెళ్లెనో అదేరీతిగా తిరిగి వచ్చునని భావము. మేఘములపై క్రీస్తు కొనిపోబడిన రీతిగనే యేదోయొక దినమున మేఘములపై ఆయన వచ్చును.

ఏదో ఒక దినమున యేసుక్రీస్తు భౌతికమైన ఈ భూమిపై పాదము మోపి యెరూషలేము పట్టణమునుండి వెయ్యేండ్లు పాలించునని క్రైస్తవ విశ్వాసులలో అనేకులు భావింతురు. ఆ పరిపాలనలో నీతిమంతులు క్రీస్తుతో కూడ పరిపాలన చేయుచుండగా అనీతిమంతులు పూర్తిగా అణగద్రొక్క బడుదురు యని కూడ చెప్పుచుందురు. ఈ సమస్తమును మానవ మేధస్సునుండియే జనించుచున్నది.

యేసుక్రీస్తు ఈ భూమిమీదకు తిరిగి వచ్చుటలో గల సంకల్పమేమి? క్రీస్తు ఈ భూమిమీద పరిపాలన చేయుటకు గాక తనకు చెందిన వారిని పరలోకమునకు కొనిపోవుటకు మాత్రమే ఆయన వచ్చునని లేఖనములు చెప్పుచున్నవి. అంతేగాక, ఆయన ఆగమనమునందు సమస్తమును దహించివేయబడును. ఆ సంగతులను పేతురు యిట్లు వివరించుచున్నాడు. "అయితే ఇప్పుడున్న ఆకాశమును భూమియు భక్తిహీనుల తీర్పును నాశనమును జరుగు దినమువరకు అగ్ని కొరకు

నిలువచేయబడినవై, అదే వాక్యము వలన భద్రము చేయబడి యున్నవి. అయితే ప్రభువుదినము దొంగవచ్చినట్లు వచ్చును. ఆ దినమున ఆకాశములు మహాధ్వనితో గతించిపోవును, పంచభూతములు మిక్కుటమైన వేండ్రముతో లయమైపోవును, భూమియు దాని మీద నున్న కృత్యములును కాలిపోవును" (2 పేతురు 3:7, 10). ప్రభువు వచ్చినపుడు ఆకాశములు భూమియు నాశనమగునని ఈ వచనములను బట్టి అర్థమగుచున్నది. ఈ మాటలనుబట్టి యెరూషలేము కూడ నాశనమగును కావున ఈ భౌతిక భూమిపై క్రీస్తు గాని ఆయన అనుచరులు గాని పరిపాలన చేయరు. ఆయన ఇప్పుడు ఖచ్చితముగా పరిపాలన చేయుచున్నాడు. ప్రకటన 1:5, 6 ప్రకారము ఇపుడు క్రైస్తవులు రాజులుగా యాజకులుగా క్రీస్తుతో కూడ పరిపాలన చేయుచున్నారు.

మూడవదిగా, ఆయన వచ్చునని మనము ఎరిగినవారమైనప్పటికి అది ఎప్పుడు సంభవించునో తెలుసుకొను మార్గమేది మనకు తెలియదు. ఇట్టి సంగతులకు సంబంధించి క్రీస్తు యిట్లు చెప్పుచున్నాడు. "అయితే ఆ దినమును గూర్చియు ఆ ఘడియను గూర్చియు తండ్రి మాత్రమే యెరుగును గాని, యే మనుష్యుడైనను పరలోకమందలి దూతలైనను కుమారుడైనను ఎరుగరు" (మత్తై 24:36). ప్రభువు రాకడనుగూర్చి అనేకులు ఊహించి చెప్పుచుందురు. ఆయన రాకడను గూర్చి తండ్రికి తప్ప కుమారునికైనను, దేవదూతలకైనను తెలియకపోయినను మానవ మాత్రులమైన నాకును నీకును ఆ సమాచార మెల్లు అందుబాటులో యుండును? లేఖనము లన్నిటిని అందలి వివిధ భాగములందు వ్రాయబడిన సంగతు లన్నిటిని కలిపి చదివి ఆయన రాకడ సమయమును గూర్చిన సమస్యను పరిష్కరింపగలమా? ఖచ్చితముగా ఆ సమయమును మనము గ్రహింపలేము.

నాలుగవదిగా, అనుకొనని గడియలో యేసుక్రీస్తు వచ్చునని

వ్రాయబడినది (2 పేతురు 3:10) ఆయన మేఘములలో వచ్చును
(1 థెస్స 4:17). యేసుక్రీస్తు సువార్తకు లోబడని వారిమీద దేవుని
యెరుగని వారిమీద పగ తీర్చుకొనుటకు ఆయన వచ్చును (2 థెస్స
1:7-9). ఆ సమయమందే పునరుత్థానము గూడ సంభవించును
(యోహాను 5:28, 29). అపుడు మనుష్య కుమారుడు తన దూత
లను పంపును; వారాయన రాజ్యములోనుండి అనగా సంఘములో
నుండి ఆటంకములగు సకలమైన వాటిని దుర్నీతిపరులను సమ
కూర్చి అగ్నిగుండములో పడవేయుదురు (మత్త 13:41). చివరకు
అందరును ఆయన మాటను బట్టి తీర్పు తీర్చబడుదురు (యోహాను
12:48, 2 కొరింథి 5:10). అప్పుడు నీతిమంతులు ప్రభువుతో నిత్యము
జీవించుటకు వెళ్లుదురు అయితే దుష్టులు నిత్యనరకాగ్నిలో వేయబడు
బడుదురు (మత్త 25:46).

అయిదవదిగా, క్రీస్తు రాకడయందు సంభవింపనున్న మరికొన్ని
యితర విషయములను గూడ గమనింపుము. క్రైస్తవుల నుద్దేశించి
మాట్లాడుచు అపొస్తలుడైన పౌలు యిట్లనుచున్నాడు. "సహోదరు
లారా, నిరీక్షణలేని యితరులవలె మీరు దుఃఖపడకుండు నిమిత్తము,
నిద్రించుచున్న వారిని గూర్చి మీకు తెలియకుండుట మా కిష్టము లేదు
యేసు మృతి పొంది తిరిగి లేచెనని మనము నమ్మిన యెడల, అదే
ప్రకారము యేసునందు నిద్రించిన వారిని దేవుడాయనతో కూడ
వెంటబెట్టుకొని వచ్చును. మేము ప్రభువు మాటను బట్టి మీతో
చెప్పున దేమనగా, ప్రభువు రాకడ వరకు సజీవులమై నిలిచియుండు
మనము నిద్రించిన వారికంటె ముందుగా ఆయన సన్నిధి చేరము.
ఆర్భాటముతోను, ప్రధానదూత శబ్దముతోను, దేవుని బూరతోను
పరలోకమునుండి ప్రభువు దిగి వచ్చును; క్రీస్తునందుండి మృతులైన
వారు మొదట లేతురు. ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము
వారితో కూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశ మండ

లమునకు మేఘములమీద కొనిపోబడుదుము. కాగా మనము సదా కాలము ప్రభువుతో కూడ నుందుము. కాబట్టి మీరు ఈ మాటల చేత ఒకని నొకడు ఆదరించుకొనుడి" (1 థెస్స 4:13-18).

ఈ వాక్య భాగమునందే అనేక సత్యములు గోచరించుచున్నవి. క్రీస్తు మరల వచ్చుననునది మొదటిది. రెండవదిగా, ఆయన పరలోకము నుండి వచ్చును. ఆయనను కలసికొనువారు భూమిమీద గాక మేఘము లలో క్రీస్తును కలుసుకొందురు. మూడవదిగా, క్రీస్తునందున్నవారు అనగా విశ్వాసులైనవారు మొదటిగా సమాధులలోనుండి లేతురు. నాలుగవదిగా, క్రీస్తు వచ్చునపుడు సజీవులమై నిలిచియుండు మనము వారితో కూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశ మండ లమునకు మేఘములమీద కొనిపోబడుదురు. అక్కడ వారు ఎల్లప్పుడు ప్రభువుతో నుందురు.

క్రీస్తు వచ్చునపుడు ఆయన భూమిమీద విశ్వాసమును కను గొనునా? అను ప్రశ్నకు "అవును" యని ఖచ్చితమైన సమాధాన మును చెప్పవచ్చును. అప్పటికి ఎందరు క్రైస్తవ విశ్వాసులు ఈ భూమిపై నివసించుచుందురో తెలుసుకొను మార్గమేదీ లేదు. మన మట్టుకు మనకు ఆ సంఖ్య ఎక్కువగా నుండవచ్చును. అయితే క్రీస్తు ఈ సంఖ్యను అనీతిమంతుల సంఖ్యతో పోల్చినపుడు బహు స్వల్ప ముగా యుండును. కావున తన ప్రజలను పోగుచేసి రాజ్యమును తనకు అప్పగించునటు తండ్రి తన కుమారుని వెనుకకు పంపును.

ప్రియ చదువరీ; నీ స్థితి యెట్టిది? నీవు క్రైస్తవుడవా? నీవు దేవునికి నమ్మకమైన కుమారుడవా? ప్రభువు వచ్చునపుడు ఆయన మృతులైన విశ్వాసులలో నిన్ను కనుగొనునా? లేదా సజీవులై నిలిచి యుండువారిలో నిన్ను కనుగొనునా? ఆ సమయము వచ్చు నపుడు నేడు మనకు తెలిసిన సమస్త విషయములకు ముగింపు సంభ

వించును. నీతిమంతులు రక్షింపబడుదురు గాని అనీతిమంతులు నిత్యాగ్నిలో వేయబడుదురు. ఆ చివరి దినమునందు మారుమనస్సు నొందుటకు దేవునికి లోబడుటకు ఏమాత్రమును సమయముండదు. దేవుని చిత్తమునకు లోబడి అందుకు తగిగా రీతిని సిద్ధపడుటకు నేడే అనుకూల సమయము. నీవు ఆ విధముగా చేయుదువని మేము ప్రార్థించుచున్నాము.

---

## అద్భుతమైన పరిశుద్ధ గ్రంధము
## ( *The Bible is Wonderful* )

బైబిలు అద్భుతమైన గ్రంథము. అది క్రైస్తవ మతానికి బలమైన పునాది. అది మానవ హక్కుల విషయములో మాగ్నకార్టా వంటిది. అది అమాయకత్వమునుండియు, మూఢత్వమునుండియు స్వతంత్రము కల్పించునది. అది మానవ ఆత్మలను బంధములనుండి తొలగించునది. బైబిలునకు సంబంధించి 4 వ్యక్తులు ముఖ్యముగా కనబడుచున్నారు. వారెవరనగా "జాన్‌విక్లిఫ్" బైబిలు అనువాదకుడు. "జాన్‌హాస్" బైబిలు చదువుట హక్కుగా భావించి హతసాక్షియైన వాడు. "జోహనీస్‌గూటెన్‌బర్గ్" మొదటి సారిగా బైబిలును అచ్చువేసినవాడు. "మార్టిన్ లూథర్" బైబిలు బోధకుని మర్మాన్ని చెప్పినవాడు.

దైవ సంబంధిత అనుభవాల్ని కలిగిన బైబిలు నిజముగ ఒక అద్భుత గ్రంథము. దీనిని దేవునిచేత పరిశుద్ధులుగా ఎంచబడినవారు పరిశుద్ధాత్మ చేత ప్రేరేపింపబడి వ్రాసిరి (2 పేతురు 1:21). లేఖనములన్నియు దైవావేశము వలన కల్గినవి (2 తిమోతి 3:16).

బైబిలు నిత్యము క్రొత్తదనాన్ని కలిగియుండి అద్భుతమైనదానిగా కనబడుచున్నది. బైబిలును చదివి దానిలోని సత్యాన్ని

గ్రహించునపుడు మానవుడు అలసిపోడెందుకు? ఎందుకంటే అది తరుగని సంపదలు గలిగిన ఒక గని వంటిది ఆది ఎప్పటికీ ఎండని ఒక జలధార నంటిది. అది ఏలియాకు ఆహారమునిచ్చిన విధవరాలి యొక్క నూనెయు, పిండియునై యున్నది. కొన్ని వందల సంవత్సరములనుండి దానినుండి వెల కట్టలేనటువంటి సంపదలను మానవుడు పొందుచున్నప్పటికి అది యింకనూ కొత్తదనాన్ని కలిగి నూతనముగ కనబడుచున్నది. అది మరే యితర పుస్తకము లేదా గ్రంథము గానీ చదువబడలేనంత సూక్ష్మముగా చదువబడినది. దానిమీద వేల కొలది వ్యాఖ్యానములు వ్రాయబడినవి. దానిలోనున్న పుస్తకముల నుండి కోట్లకొలది ప్రసంగములు చేయబడినవి. ఆదిమ బైబిలు ఎప్పటికీ తరుగనటువంటి ఒక గని వంటిది. అది జీవము కలిగిన ఒక రొట్టె వంటిది. దానిని ప్రతిరోజు ఎన్ని ముక్కలుగా కోసుకొని మనము తిన్నప్పటికిని అది తరుగక యింకనూ మిగిలి యుంటుంది. మానవుని క్రియలు నిష్ప్రయోజనములై పనికిరాకుండా పోవచ్చును గానీ బైబిలునందున్న క్రియలు అక్షరాల జరుగును.

సమైక్యతను చూపుటలో బైబిలు అద్భుతమైన గ్రంథముగా నున్నది. అది వ్రాయబడటానికి కల్పించబడ్డ ప్రత్యేకమైన పరిస్థితులు కూడా సమైక్యతను చూపుతూ అద్భుతముగ నున్నది బైబిలు సుమారు రెండు ఖండముల మీద, కనీసము మూడు భాషలలో వ్రాయబడినది. ఆది పూర్తిగా వ్రాయబడటానికి సుమారు 1600 సంవత్సరముల కాలములో 40 మంది విభిన్న గ్రంథకర్తలు పని చేయవలసి వచ్చినది. అది రకరకములైన పరిస్థితులలో వ్రాయబడెను. గుడారములలో, ఎడారులలో, పట్టణాలలో, భవంతులలో, కందకములలో, అపాయకరమైన పరిస్థితులల్లో, సంతోషకరమైన పరిస్థితులలోనూ వ్రాయబడినది. అయినప్పటికీ బైబిలునందలి వివిధ భాగములను కలిపినపుడు ఎటువంటి అరమరికలు లేకుండా ఒక భాగములో మరి

గొప్పటి సంబంధము కలిగి యుండును. ఇది ఎట్లు సంభవము? లేదా ఏలా సాధ్యము? దానికి ఒక్కటే సమాధానము కలదు. "దేవుడే దీని కంతటికి మూలకారణమై యున్నందున యిది సాధ్యపడువది."

ప్రపంచములో బైబిలుకు గల పలుకుబడిని గమనించినపుడు అది కూడా అద్భుతముగనే తోచుచున్నది. బైబిలుకున్న పలుకుబడి చేత హీనవుడు ఉన్నతమైన స్థాయికి చేరుకొనగలిగాడు. బీదలను అణగద్రొక్కుట బానిసత్వమనేవి పూర్తిగా తగ్గిపోయినవి. స్త్రీలకు ప్రాముఖ్యత కల్పించబడినది. నీతి, నిజాయితీలు పెరిగినవి. నియంతృత్వము తొలగించబడినది. విద్యావకాశములు కల్పించబడినవి. నిరక్ష్యరాస్యత నిర్మూలించబడినది. నాగరిక ప్రపంచాన్ని తయారు చేయుటలో మనుష్యులందరు చేసిన కృషికంటె బైబిలే ఎక్కువ కృషి చేసెను. సంగీత సంబంధమైన వాటి విషయములు బైబిలుయొక్క పలుకుబడిని తొలగించి చూచినపుడు ఆ సంగీతము నిర్వీర్యముగా వినబడును. అదేవిధముగా కావ్యసంబంధమైన వాటి విషయములు బైబిలు పలుకుబడిని తొలగించి చూచినపుడు ఆ కావ్యము సొంపులేని కావ్యముగా యుండును. చిత్రకళ యందు బైబిలు పలుకుబడి లేనపుడు ఆ చిత్రకళ నిస్తేజముగ నుండును. బైబిలు సిద్ధాంతములమీద ఆధారపడిన గ్రంథములను తొలగించినపుడు, నాగరికత క్షీణింపోవును. అదే విధముగా బైబిలుమీద ఆధారపడి వ్రాయబడిన గ్రంథములను గ్రంథాలయములనుండి తొలగించినపుడు మంచి గ్రంథ పఠనము మనకు లేకుండ పోవును. అందుచేత బైబిలు చాలా అద్భుతమైనది. దానియొక్క ప్రభావము సంఘములో చాలా ఎక్కువగ నున్నది.

—రోయ్ బీస్లే.

## రక్షణ - భూత, వర్తమాన, భవిష్యత్

## ( *Salvation - Past, Present, Future* )

దేవుడు "మనలను రక్షించెను" యని పౌలు చెప్పుచున్నాడు (2 తిమోతి 1:8, 9). రక్షింపబడుచున్న వారికి సువార్తయే దేవుని శక్తియని కూడా చెప్పుచున్నాడు (2 కొరింథీ 1:18). మరల పౌలిట్లను చున్నాడు : "మనము రక్షింపబడుదుము" (రోమా 5 9). కనుక రక్షణ భూత, వర్తమాన, భవిష్యత్ కాలములకు ఉద్దేశింపబడినట్లు మనము చూడగలము. అది గతించిపోయిన ఒక సంఘటన, ప్రస్తుతము జరుగుచున్న కార్యము మరియు భవిష్యత్ సమాప్తియై యున్నది. భవిష్యత్ లో తుదముట్టించు వరకు రక్షణ విషయములో సంపూర్ణ సిద్ధి పొందితిమనుకొనవలదు.

### నీతిమంతులుగా తీర్పు తీర్చబడుట

రక్షింపబడుటయే నీతిమంతులుగా తీర్పు నొందుట యనుకొనవచ్చును. "ఆయన కృపచేతనే ఉచితముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు" (రోమా 3:24). "మరింత నిశ్చయముగా ఆయన రక్తమువలన యిప్పుడు నీతిమంతులముగా తీర్చబడితిమి" (రోమా 5:9). "కాబట్టి విశ్వాసమువలన మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగి యుందము" (రోమా 5:1). నీతిమంతులుగా తీర్చుట అనగా నిర్దోషి యని తీర్పు జెప్పుట. దేవుడొకనిని క్షమించినప్పుడు అతడు నీతిమంతుడని ఆయన తీర్మానించుచున్నాడు. ఇది మానవుడు సంపాదించగలిగే నీతి కాదుగాని మానవునికి బదులుగా క్రీస్తు చేసిన దానిని బట్టి యిది సాధ్యమగుచున్నది. ఆయన మరణము మానవుని నీతిమంతునిగా సామర్థ్యము ననుగ్రహించెను. అదే సమయములో ఆయన తన

న్యాయమును నిర్వహించుచున్నాడు (రోమా 3:26). సువార్త దేవుని నీతిని బయలుపరచుచున్నది. నీతిమంతులుగా తీర్పుతీర్చు ఆయన సంకల్పము అదియే. ధర్మశాస్త్రము దేనిని చేయజాలకపోయెనో దానిని దేవుని బహుమానమగు ఆయన కుమారుడు సాధ్యపరచెను. (రోమా 8:3, 4). ఇది ఎందువలన సాధ్యమగుచున్నదంటే, వారు క్రీస్తుయొక్క రక్తములో పవిత్రపరచబడి యున్నారు. మరియు ఆయన నీతిని ధరించుకొనిరి.

## పరిశుద్ధ పరచబడుట

ప్రస్తుతము రక్షింపబడుచున్నామను పద్ధతియే పరిశుద్ధతనొందు విధానమనుకొన వచ్చును. పరిశుద్ధపరచబడుట అనగా వేరుచేయ బడుట. పరిశుద్ధమైన ప్రయోజనము కొరకు ప్రత్యేకింపబడుటయును తలంపు దీనియందున్నది. ఆ క్రియకు సంబంధించిన నామవాచకమే "పరిశుద్ధుడు". క్రైస్తవులే పరిశుద్ధులు, పరిశుద్ధత నిమిత్తము ప్రత్యేకింపబడిన జనులు.

"నేను పరిశుద్ధుడనై యున్న ప్రకారము మీరును పరిశుద్ధులై యుండుడి" యని దేవుడు చెప్పుచున్నాడు (1 పేతురు 1:16). "అందరితో సమాధానమును పరిశుద్ధతయు కలిగియుండుటకు ప్రయత్నించుడి. పరిశుద్ధత లేకుండ ఎవడును ప్రభువును చూడడు" యని మనము హెచ్చరింపబడితిమి (హెబ్రీ 12:14). నిజానికి, క్రైస్తవుని అభివృద్ధి విధానమే పరిశుద్ధపరచబడు మార్గము. వివిధమైన సంపూర్ణ స్థాయిలు సంఘమునందున్నవి. క్రీస్తునందు క్రొత్తగా జన్మించిన శిశువులు కొందరు; కొద్దిగా ఎదిగిన మరికొందరు; మిగిలినవారు సంపూర్తిగా ఎదిగినవారనుకొన వచ్చును. ఒక సంఘములో ఎదిగిన సభ్యులనే మనము కనుగొనుచున్నట్లయితే, అది మనకు దుఃఖకరము. ఎందువలనంటే ఈ మధ్యలో పిల్లలెవరును జన్మింపలేదు.

చాల కాలమునుండి సంఘమందున్న వారు, వారు పొందియున్న దానిని అనగా క్రీస్తు నందలి శిశువులనుండి ఉత్కృష్టమైన ప్రవర్తనా ప్రమాణమును కోరుదురు. వారిని కొన్ని మారులు ఆక్షేపించి, చిన్న చూపు చూసి, నిరుత్సాహపరుతురు. అందువలన అతడు మాని వేయును. క్రొత్తగా జన్మించిన వారిపై రాళ్ళు రువ్వుటకంటె తాల్మి ప్రదర్శింపవలసిన అవసరమున్నది. క్రైస్తవ పురోగమన పథములో వారికి సహాయము చేయవలెను. ఇప్పుడు నీవు క్రీస్తునందు పెద్దవాడవై తివను, ఒకప్పుడు నీవును పిల్లవానివలె ఆలోచించితివనియు, మాట్లాడి వనియు జ్ఞాపకముంచుకో. నీవు పిల్లవాని చేష్టలు మానివేసిన తరువాత సహనమును కలిగియుండి ఎదుగుటకు సమయము లేనివారి యెడల ఓర్పును కనబరుచుము.

నిజానికి, మనము అతిశయించుటకైనను, గర్వించుటకైనను హేతువు లెక్కడలేవను విషయము ఎప్పుడును ఆలోచించము. మనము ఈ శరీరములో జీవించుచున్నంత కాలము పాపము చేయుచు దేవుడనుగ్రహించు మహిమను పొందలేకపోవు చున్నాము. మానవ మాత్రుడెవడును పరిపూర్ణ పరిశుద్ధుడు కాడు. "మనము పాపము లేనివారమని చెప్పుకొనిన యెడల మనలను మనమే మోసపుచ్చు కొందుము; మరియు మనలో సత్యముండదు." (1 యోహాను 1:8). పరిశుద్ధత నొందుట యనునది జరుగుచుయుండు పద్ధతియని, ఈ వాస్త వము మన మనస్సుపై ముద్రవేయుచున్నది. పౌలు థెస్సలోనికయుల కొరకిట్లు ప్రార్థించెను: "సమాధాన కర్తయగు దేవుడు మిమ్మును సంపూర్ణముగా పరిశుద్ధపరచును గాక" (I థెస్స 5:23). క్రైస్తవులు పరిశుద్ధ పరచబడుచున్నారు గాని సంపూర్తిగా కాదు. మనము జీవించు నంత కాలము ఎదుగుచుయుండవలెను.

## మహిమ పరచ బడుట

భవిష్యత్ సమాప్తియే మహిమ నొందుట యని చెప్పుకొన

వచ్చును. "క్రీస్తుతో శ్రమ పొందిన యెడల, క్రీస్తుతో కూడ మహిమ పొందుదుము" (రోమా 8:17). పౌలిట్లు ఆరోపించుచున్నాడు: "మన పౌరస్థితి పరలోకమందున్నది; అక్కడనుండి మన ప్రభువైన యేసు క్రీస్తు అను రక్షకుని నిమిత్తము కనిపెట్టుకొని యున్నాము. సమస్తమును తనకు లోబరుచుకొనజాలిన శక్తిని బట్టి ఆయన మన దీన శరీరమును తన మహిమగల శరీరమునకు సమరూపముగల దానిగా మార్చును" (ఫిలిప్పీ 3:20, 21).

శరీరము మంటిలో యున్నంతకాలము సంపూర్ణ రక్షణ పొందగలమనుకొన వీలుపడదు. "విజయమందు మరణము మ్రింగివేయబడెను" యని వ్రాయబడినట్లు, ఇది సంభవించగా రక్షణ సంపూర్ణ సిద్ధినొందును. శరీరము క్షయమైనదిగా విత్తబడి అక్షయమైనదిగా లేపబడును; బలహీనమైనదిగా విత్తబడి బలమైనదిగా లేపబడును; ఘనహీనమైనదిగా విత్తబడి మహిమగలదిగా లేపబడును; ప్రకృతి సంబంధమైన శరీరముగా విత్తబడి ఆత్మసంబంధమైన శరీరముగా లేపబడును; ప్రకృతి సంబంధమైన శరీరమున్నది గనుక ఆత్మసంబంధమైన శరీరము కూడ ఉన్నది (1 కొరింథీ 15 : 42-44). సూర్యునికి, చంద్రునికి, నక్షత్రములకు మహిమ ఉన్నది. వాటి మహిమలో ఒకదానికొకటి భేదమున్నది (1 కొరింథీ 15 : 41, 42). "ప్రియులారా, యిప్పుడు మనము దేవుని పిల్లలమైయున్నాము. మనమిక ఏమవుదుమో అది యింక ప్రత్యక్ష పరచబడలేదు. గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్లుగానే ఆయనను చూతుము, గనుక ఆయనను పోలి యున్నామని యెరుగుదుము" (1 యోహాను 3 : 2). "భూమి మీద మన గుడారమైన యీ నివాసము శిథిలమైపోయినను, చేతిపని కాక దేవునిచేత కట్టబడినదియు నిత్యమైనదియునైన నివాసము పరలోక

మందు మనకున్నదని యెరుగుదుము. మనము దిగంబరులము కాక వస్త్రము ధరించుకొనినవారముగా కనబడుదుము. కాబట్టి పరలోకము నుండి వచ్చు మన నివాసము దీనిపైని ధరించుకొన నపేక్షించుచు దీనిలో మూల్గుచున్నాము. ఇది తీసివేయబడవలెనని కాదు గాని మర్త్యమైనది జీవము చేత మ్రింగివేయబడునట్లు, ఆ నివాసమును దీనిపైని ధరించుకొన గోరుచున్నాము" (2 కొరింథీ 5:1-4).

## ఒక హెచ్చరిక వాక్యము

"ప్రభువైన యేసుక్రీస్తునామమునను మన దేవుని ఆత్మయందును మీరు కడుగబడి, పరిశుద్ధపరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి" (1 కొరింథీ 6:11). మనమందరమును ముసుగులేని ముఖముతో ప్రభువు యొక్క మహిమను అద్దమువలె ప్రతి ఫలింపజేయుచు, మహిమనుండి అధిక మహిమ పొందుచు, ప్రభువగు ఆత్మ చేత ఆ పోలికగానే మార్చబడుచున్నాము" (2 కొరింథీ 3:18). "తన రాజ్యమునకును మహిమకును మిమ్మును పిలుచుచున్న దేవునికి తగినట్టుగా మీరు నడుచుకొనవలెనని మేము మీలో ప్రతి వానిని హెచ్చరించుచున్నాము" (1 థెస్స 2:12).

—రేమండ్ సి. కెల్సీ

---

## ప్రశ్నలతోనే జవాబు

### (*Answering with Questions*)

"డినామినేషన్లతో సంబంధము లేని క్రైస్తవ్యము ఈనాడు సాధ్యమా? అనే ప్రశ్నకు జవాబుగా మరి కొన్ని ప్రశ్నలు వేసి వాటినే జవాబుగా సమర్పించుట మంచిది. అట్టి కొన్ని ప్రశ్నలు ఈ దిగువ నీయబడినవి. ఆలోచించండి :

నేడు ప్రపంచములో ఎక్కడైనా సరే ఒకడు క్రీస్తునుగూర్చి తెలుసుకొని, ఆయనే దేవుని కుమారుడని, తన రక్షకుడని విశ్వసించి, పాపముల విషయమై మారు మనస్సు పొంది, పాప క్షమాపణ నిమిత్తము ముంచడము బొందితే, అతడా క్షణమందు రక్షింపబడగలడా? అతని క్రైస్తవుడనవచ్చునా?

అతడు ఏ డినామినేషన్‌లోను చేరకుండా యుంటే అతడింకా క్రైస్తవుడా? రక్షింపబడినవాడా? ఒకడు ఏ డినామినేషన్‌లోను చేరకుండా నేడు క్రైస్తవునిగా యుండ గలడా? ఒక వందమంది క్రైస్తవులై ఏ డినామినేషన్‌లోను చేరకుండా యుండి తామే ఒక స్థానిక సంఘముగా ఏర్పడి, క్రొత్త నిబంధన ప్రకారము దేవుని నారాధించుచుండిన యెడల, వారి ఆరాధన దేవునికి అంగీకారమైనదా? అట్లారాధించుట వలన వారొక డినామినేషన్ అగుదురా?

ఈ వందమంది యితరులకు క్రీస్తును బోధించుట ద్వారా వారి సంఖ్య 200, 500, 1000 లేదా 2000 లకు పైగా పెరిగిన యెడల, వారు వందమంది యున్నప్పటికంటె వేరైన వారగుదురా? ఈ దేశమంతటా లేక ప్రపంచమంతటాయున్న ప్రజలు క్రీస్తు షరతులకు లోబడి రక్షింపబడి, వారు ఏ డినామినేషన్‌లోను చేరకుండా యుంటే, అది దేవునికి అంగీకారమైనదా?

ఈ ప్రజలు దేవుని వాక్యప్రకారము సంఖ్యలో పెరుగుతూ వెయ్యి లేక, ఇరవై వేల స్థానిక సంఘాలుగా ఏర్పడితే, వారొక డినామినేషన్ అవుదురా? అట్లయితే ఎప్పుడవుదురు?

క్రొత్తనిబంధనను చదువునప్పుడు నీవు కనుగొనే మాదిరి యిదే కాదా? దేవుని ప్రజలు అప్పుడు క్రైస్తవులని మాత్రమే పిలువబడ్డారు కదా? వారప్పుడు క్రీస్తు సంఘమై యుండలేదా? ప్రభువును ఆరాధించ

డానికి, ఆయన సేవ జేయడానికి వారు పలు స్థానిక సంఘాలుగా ఏర్పడ లేదా ? నిజమే వారికి సమస్యలు, సాధక బాధకాలు, బలహీనతలు ఉండేవి, అయినను వారు క్రైస్తవులు, శిష్యులు, సహోదరులు, పరిశుద్ధులు, అంతకంటే వారు ఎక్కువా ?

అదే సంగతి 20 వ శతాబ్దములోగాని, మరియేశతాబ్దములో గాని సాధ్యపడదా ? సాధ్యపడకపోతే ఎందుకుకాదు ? 20వ శతాబ్ద ములోగాని, మరి యేశతాబ్దములోనైనాగాని ప్రజలు డినామి నేషన్లలో చేరకుండా క్రైస్తవులు కాగలిగితే, వారు సూక్ష్మంగా క్రీస్తు సంఘస్తులుకారా ? కాకపోతే ఎందుకు కారు ?

దీని సంగతియేమి ? డినామినేషన్లతో పొత్తులేని క్రైస్తవ్యము ఈనాడు సాధ్యమా, కాదా ? క్రొత్తనిబంధన మాదిరికి తిరుగుటవలన నేడు ప్రజలు క్రైస్తవులుగా మాత్రము యుండుట సాధ్యమే. విశ్వా సుల సమాజములు మతశాఖలతో కలసియుండ నవుసరంలేదు. క్రీస్తు నామము ధరించిన వారందరి యెడల యిది వాస్తవమయ్యే దినాన్ని మనందరము ప్రభువు దయవలన త్వరలో చూచెదము గాక !

— హాగ్ ఫుల్ ఫోర్డ్

---

## ఆలయము

ఆలయ మంటే రాతి కట్టడం కాదు బండబారిన మనిషి గుండె మెత్తబడి, జీవ వాక్కువిని, విశ్వసించి బాప్తిస్మముతో క్షమ, దయ, ధర్మగుణాలు దీప్తించినప్పుడు రక్షింపబడిన వ్యక్తి హృదయాంత రంగమే జీవముగల దేవునికి ఆలయ మవుతుంది! పని, పరామర్శ, పరిచర్య, ప్రార్థన, పాట, ప్రసంగం, ప్రభువు బల్ల, కానుకలు— సత్యారాధనతో నిత్యం విలసిల్లేదే ప్రభువు కోరిన ఆలయమవుతుంది! దేవుని ఆలయం పరిశుద్ధమైయున్నది. మీరట్టి ఆలయమైయున్నారన్నది

దేవోక్తి. దేవుని ఆలయాన్ని ఎవరన్నా పాడుచేస్తే; దేవుడు వానిని పాడుచేయునన్నది - పౌలు సూక్తి! (1 కొరింథీ 3:16-17; 2 కొరింథి 6 : 14-18.)

— S. J. మేడిది, కొణితివాడ

## విత్తనము - దాని పంట

మనము విత్తినదే కోయుదుము. గోధుమ గింజను విత్తి గురుగులను పండించము.

అపును దేవుని వాక్యము విత్తనముతో పోల్చబడెను (లూకా 8 : 11).

దేవుని వాక్యమను విత్తనము మొదటి శతాబ్దములో ఏపంటను ఇచ్చెనో ఈ ఇరువదవశతాబ్దములో కూడా అదే పంటను ఇచ్చునుగదా.

ఆ దినములలో అపొస్తలులు ప్రవక్తలు క్రీస్తు వాక్యమును విత్తగా (కొల 3 : 16) ప్రతిచోట క్రీస్తు సంఘములు రూపొందెను. అవన్నియు క్రీస్తు సంఘములని పిలువబడెను, వ్రాయబడెను (రోమా 16 : 16). అపొస్తలులు ప్రకటించిన వాక్యము లేక విత్తనము ఏమై యుండెను ?

క్రీస్తు వాక్యము. కొల 3 : 16, క్రీస్తు సువార్త. గల 1 : 7, క్రీస్తు సత్యము. 2 కొరి 11:10, క్రీస్తు బోధ. 2 యోహా 9, క్రీస్తు జీవము. కొల 3 : 4, క్రీస్తు మార్గము. అ. కా. 19:23, క్రీస్తు పని. ఫిలి 2 : 30, క్రీస్తు దాసుడు. 1 కొరి 7 : 22, క్రీస్తు సేవకుడు. 1 కొరి 4 : 1, క్రీస్తు పరిచారకుడు. రోమా 15 : 15-16, క్రీస్తు వాడు 1 కొరి 1 : 12, క్రీస్తు సంబంధులు. గల 3 : 29, క్రీస్తును సంపాదించుకొని. ఫిలి 3 : 9, క్రీస్తు నిమిత్తము. ఫిలి 3 : 7, క్రీస్తు నియమము. గల 6 : 2, క్రీస్తు మర్మము. ఎఫె 3:3, 4, క్రీస్తు శక్తి. 2 కొరి 12 : 9, క్రీస్తు ఆత్మ. రోమా 8:9, క్రీస్తు రక్తము. ఎఫె 2:13, క్రీస్తు ఐశ్వర్యము. ఎఫె3:8-11,

క్రీస్తు దినము. ఫిలి 2 : 16, క్రీస్తు న్యాయపీఠము. 2 కొరి 5 : 10, క్రీస్తు శరీరము. ఎఫె 4 : 12, క్రీస్తు సంఘములు. రోమా 16 : 16, క్రీస్తు రాజ్యము. ప్రక 11 : 15,

క్రీస్తు సేవకులైన అపొస్తలులు క్రీస్తు పనిలో క్రీస్తు బోధయందు నిలిచి క్రీస్తు వాక్యమును విత్తినపుడు ఎంత నిశ్చయముగా క్రీస్తు సంఘములు మొలచెనో లేక ఏర్పడెనో చూడుడి: "క్రీస్తు సంఘము లన్నియూ మీకు వందనములు చెప్పుచున్నవి." (రోమా 16 : 16).

అవును విత్తబడిన వాక్యము "క్రీస్తు వాక్యము" గనుక ప్రతి స్థలమందును, ప్రతి దేశమందును, ప్రతి కాలమందును క్రీస్తు సంఘములే వెలయును క్రీస్తు సంఘములు అనియే పిలువబడును, క్రీస్తు సంఘములనియే వ్రాయబడును.

మరియు క్రీస్తు సంఘముగా కూడిన వారిమధ్యనే క్రీస్తు ఉండును. ఏలయనగా వారు క్రీస్తు నామమును కలిగియుండి, వారు క్రీస్తు నామమున కూడియున్నారు గనుక.

అయితే అపొస్తలులు ప్రకటింపని "మరియొక సువార్త" ప్రకటింపబడిన యెడల నిశ్చయముగా మరియొక సంఘములు ఏర్పడును. (గల 1 : 8, 2 కొరి 11 : 4). అవును నేడు మనము చూచుచున్న విభిన్న పేరులుగల సంఘములు భిన్నమైన సువార్త వలన ఏర్పడినవి. అందుచే అవి భిన్నమైన నామములతో పిలువబడుచు, ప్రకటింపబడుచు, వ్రాయబడుచున్నవి. మరియు అవి "సత్యమునకు భిన్నమైన బోధ" చేయుచున్నందున (2 తిమొ 1 : 3-4), క్రీస్తు సత్యమువలన వెలసియున్న క్రీస్తు సంఘములకు కూడా అవి పూర్తిభిన్నత్వము కలిగియున్నవి.

పరిశుద్ధాత్మ అపొస్తలులకు బయలు పరచిన సర్వసత్యమును

గ్రంథముగా వ్రాసి సంపూర్ణ నియమముగా సంఘమునకు ఇవ్వబడి యున్న క్రొత్తనిబంధన గ్రంథము నుండి మాత్రము తెలిసికొని నేర్చుకొని, ఆచరించినచో ఒకే బోధ ఒకే సిద్ధాంతము, ఒకే పేరు ఒక్క ఆత్మయందు ఒక్కడుగు జాడలలో నడచి, ఒక్క ప్రభువగు క్రీస్తునందు ఒక్క రాజ్యవాసులముగా ఉండగలము. క్రీస్తు వాక్యము విత్తి, క్రీస్తు సంఘములను పండించుదము.

— పాల్ గూటం, గొల్లవిల్లి.

## "నేనే మార్గము"

(యోహాను 14 : 1-6)

"మీ హృదయమును కలవర పడనియ్యకుడి, దేవుని యందు విశ్వాసముంచుచున్నారు. నా యందును విశ్వాసముంచుడి, నా తండ్రి యింట అనేక నివాసములు కలవు, లేని యెడల మీతో చెప్పుదును; మీకు స్థలము సిద్ధపరచ వెళ్ళుచున్నాను. నేను వెళ్ళి మీకు స్థలము సిద్ధపరచిన యెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నాయొద్ద నుండుటకు మిమ్మును తీసికొని పోవుదును. నేను వెళ్ళుచున్న స్థలమునకు మార్గము మీకు తెలియునని చెప్పెను. అందుకు తోమా - ప్రభువా, యెక్కడికి వెళ్ళుచున్నావో మాకు తెలియదే; ఆ మార్గమేలాగు తెలియునని ఆయన నడుగగా, యేసు - "నేనే మార్గమును, సత్యమును, జీవమును, నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు." (యోహాను 14 : 1-6).

పై సంభాషణలో యేసు ప్రభువు పరలోకమునకు ఎక్కిపోవు సమయము దగ్గరకు వచ్చినదని ముందుగా శిష్యులకు ఆ సంగతిని తెలియపరచుచున్నాడు. తోమా-అప్పుడు ఈ ప్రశ్న క్రీస్తు వారిని అడిగినాడు. "ప్రభువా! ఎక్కడికి వెళ్ళుచున్నావు? నీవు వెళ్లే ఆ మార్గము మాకేలాగు తెలియునని" అడిగెను.

యేసు ప్రభువు అనేకసార్లు వారితో మాట్లాడినప్పుడు ఈ విషయమును గూర్చి వారికి చెప్పెను. "పరలోకమందున్న దేవుడు తన తండ్రి; ఆ తండ్రి యొద్దనుండి తాను వచ్చితినని" చెప్పెను.

"నా యిష్టమును నెరవేర్చుకొనుటకు నేను రాలేదు; నన్ను పంపిన వాని చిత్తము నెరవేర్చుటకే పరలోకము నుండి దిగి వచ్చితిని" అని ఆయన చెప్పెను (యోహాను 6:33). మరియు "పరలోకమునుండి దిగి వచ్చిన వాడే, అనగా పరలోకములో ఉండు మనుష్య కుమారుడే తప్ప పరలోకమునకు ఎక్కి పోయిన వాడెవడును లేడు" (యోహాను 3 : 13) అని కూడ చెప్పెను.

యేసు ప్రభువు పరలోకమందున్న తండ్రి యొద్దనుండి వచ్చితిని తిరిగి తండ్రి యొద్దకు వెళ్ళుదునని వారికి చెప్పెను. మరియు వారిని కూడ తనయొద్ద నుండుటకు మరల వచ్చి తీసికొని పోదునని చెప్పెను.

పరలోకమునకు వెళ్ళు మార్గము ఏలాగు తెలియునని అడుగగా - యేసు - "నేనే మార్గమును" అని చెప్పెను.

పరలోకానికి పోవు మార్గములను గూర్చి ఆయన చెప్పలేదు గాని. "నేనే మార్గమును" అని చెప్పెను.

## రెండు ద్వారములు

క్రీస్తు రెండు మార్గములను గూర్చి చెప్పినాడు.

1. నాశనమునకు పోవు ద్వారము.

2. జీవమునకు పోవు ద్వారము (మత్తయి 7 : 13, 14)

1. "నాశనమునకు పోవు ద్వారము వెడల్పును, ఆ దారి విశాలమునై యున్నది, దాని ద్వారా ప్రవేశించు వారు అనేకులు" (మత్తయి 7 : 13).

ఆదాము హవ్వలు సాతాను మోసములోపడి, దేవుని ఆజ్ఞకు అవిధేయులై పాపములో పడిన నాటినుండి మానవ జనాంగము సాతాను మార్గమైన ఈ విశాల మార్గములో నడచుకొనుచు నాశన పాత్రులగుచున్నారు.

"అప్పుడాయన యెడమ వైపున ఉండు వారిని చూచి - శపింప బడిన వారలారా, నన్ను విడిచి అపవాదికిని వాని దూతలకును సిద్ధ పరచబడిన నిత్యాగ్నిలోనికి పోవుడి" (మత్తయి 25 : 41)

నాశనమునకు పోవు ఈ విశాల మార్గములో నుండి తప్పించు కొని జీవమునకు పోవు ఇరుకుమార్గము క్రీస్తు ద్వారా ఏర్పరచబడినది. దీనిని కనుగొను వారు కొందరే.

2. "జీవమునకు పోవు ద్వారము ఇరుకును, ఆ దారి సంకుచితము నై యున్నది. దాని కనుగొను వారు కొందరే" (మత్తయి 7 : 14).

ఇరుకు మార్గము; దాని ద్వారము కూడ ఇరుకు. ప్రభువు చెప్పి నది: "ఇరుకు ద్వారమున ప్రవేశించుడి" (మత్తయి 7 : 13) "నేనే మార్గమును" (యోహాను 14:6) అని చెప్పియున్నారు.

హిందువులు మోక్షమునకు పోవుటకు భక్తి మార్గము, కర్మ మార్గము, జ్ఞాన మార్గములను ఉపదేశించిరి. గాని ఇందు మార్గ దర్శకుడు లేడు. ఇవి వారు ఏర్పరచుకొన్న మార్గములు.

"యెహోవా, తమ మార్గము నేర్పరచుకొనుట నరుల వశ ములో లేదనియు, మనుష్యులు తమ ప్రవర్తనయందు సన్మార్గమున ప్రవర్తించుట వారి వశములో లేదనియు నే నెరుగుదును" (యిర్మీయా 10 : 23).

"ఒకని యెదుట సరియైనదిగా కనబడు మార్గము కలదు. అయితే తుదకు అది మరణమునకు త్రోవతీయును" (సామెతలు 14 : 12).

"ఒకని మార్గము వాని దృష్టికి యథార్థముగా కనబడును. అయినను తుదకు అది మరణమునకు చేరును" (సామెతలు 16 : 25) "నా తలంపులు మీ తలంపుల వంటివి కావు. మీ త్రోవలు నా త్రోవలవంటివి కావు ఇదే యెహోవా వాక్కు" (యెషయా 55 : 8).

పై వచనములను బట్టి చూడగా మానవుడు మోక్ష రాజ్యమునకు తన స్వంత ప్రయత్నముల ద్వారా చేరలేడు. క్రీస్తు ద్వారా తప్ప ఎవడును తండ్రియైన దేవుని యొద్దకు పరలోకమునకు పోలేడు. అందువలన ప్రభువు "నేనే మార్గమును" అని చెప్పెను.

## క్రీస్తే మాదిరి

1 పేతురు 2:21-25 లో పేతురు ఇట్లు చెప్పాడు : "క్రీస్తు మీ కొరకు బాధపడి, మీరు తన అడుగు జాడల యందు నడచుకొనునట్లు మీకు మాదిరి యుంచిపోయెను". క్రీస్తు, నా వెంబడి రండి, నన్ను వెంబడించుమని చెప్పెను.

క్రీస్తు మన జీవిత ఆదర్శము. దేవుడు తొలి మానవుని తన రూపములో తన పోలికలో సృజించెను. క్రీస్తు వారు ఈ లోకములో దేవుడు సృజించిన పరిపూర్ణ మానవుడు ఎట్లుండవలెనో ఆ మాదిరిని తన జీవితమునందు చూపించెను. క్రీస్తు ఈ లోకమందు జీవించిన మాదిరిని మనము జీవించవలెను. "నా యందు పాపమున్నదని మీలో ఎవడు స్థాపించును?" (యోహాను 8:45) అని సవాలు చేసెను.

ఆయన పాపరహితుడు-పరిశుద్ధుడు. "నేను లోకమునకు వెలుగును, నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగు కలిగి యుండునని వారితో చెప్పెను" (యోహాను 8:12). క్రీస్తు ప్రభువును వెంబడించువాడు ఆయనవలె జీవించవలెను. ఆయన చెప్పినట్టు చేయవలెను.

ఆయన పరిశుద్ధుడు, ఆయన చేతులు తాకగానే కుష్టురోగులు శుద్ధులైరి. ఆయన వస్త్రమును ముట్టగానే రోగులు స్వస్థపడిరి. ఆయన

పాదములు నీళ్లపై నడిచెను. ఆయన కండ్లు మానవ హృదయములోని ఆలోచనలను చూడగలిగెను. ఆయన నోరు దయగల మాటలు మాట్లాడెను.

"అప్పుడందరును ఆయనను గూర్చి సాక్ష్యమిచ్చుచు, ఆయన నోటనుండి వచ్చిన దయగల మాటల కాశ్చర్య పడిరి" (లూకా 4:22).

"ఆయన మాటలు వినిన వారందరు ఆయన ప్రజ్ఞకును ప్రత్యుత్తరములకును విస్మయ మొందిరి" (లూకా 2 : 47).

"యేసు దేవాలయములోకి వెళ్ళి బోధించుచుండెను. యూదులు అందుకు ఆశ్చర్యపడి చదువుకొనని ఇతనికి ఈ పాండిత్యమెట్లు వచ్చెనని చెప్పుకొనిరి" (యోహాను 7 : 14).

"ఆ బంట్రౌతులు - ఆ మనుష్యుడు మాటలాడినట్లు ఎవడును ఎన్నడును మాటలాడ లేదనిరి" (యోహాను 7 : 46).

ఆయన సద్దూకయ్యుల నోరు మూయించెను (మత్తయి 22:34) మరియు ఆదినమునుండి ఎవరును ఆయనను ఒక ప్రశ్నయు అడుగ తెగింపలేదు.

ఆయన ఎన్నడును తన నోటనుండి ఒక వ్యర్థమైన మాట పలుక లేదు. "ఆయన సాత్వికుడు దీనమనస్సు గలవాడు" (మత్తయి 11:29).

ఆయన తాను పరమ గురువై యుండియు పాప మానవులైన తన శిష్యుల పాదములు పట్టుకొని కడిగెను (యోహాను 13 అధ్యా)

"కాబట్టి ప్రభువును బోధకుడనైన నేను మీ పాదములు కడిగిన యెడల మీరును ఒకరి పాదములను ఒకరు కడుగ వలసినదె" (యోహాను 13:14). క్రీస్తు యేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగి యుండుడి (ఫిలిప్పి 2 : 5-11).

"ఎవడైనను నన్ను వెంబడింప గోరిన యెడల తన్ను తాను ఉపేక్షించుకొని, తన సిలువ నెత్తికొని నన్ను వెంబడింపవలెను" (మత్తయి 16 : 24).

ఆయన అనగా యేసుక్రీస్తు మనకొరకు సిలువ మోసి సిలువపై తన ప్రాణమును మన కొరకు అర్పణగా అర్పించెను. మనము ఆయన కొరకు మన ప్రాణమును పెట్టబద్ధులమైయున్నాము. క్రీస్తుతో వెళ్ళవలెనన్న Self Denial (నిస్స్వార్థత) Self Sacrifice (నిస్స్వార్థ త్యాగము) అవసరము. క్రీస్తు మార్గము ఇరుకు మార్గము - క్రీస్తు మార్గము సిలువ మార్గము ఈ మార్గములో నడచి వెళ్ళువారు చివరిగా పరలోకము చేరుదురు. అప్పుడు వారు ప్రభువును పోలినవారై యుందురు.

— P. ప్రకాశం, హైదరాబాద్.

---

## ఆత్మ - వాక్యము

## ( *The Spirit and the Word* )

ఆత్మకును వాక్యమునకును ఉన్న సంబంధమును గూర్చి క్రైస్తవలోకంలో కొంత గలిబిలి యున్నది. లేఖనములకు వేరుగా పరిశుద్ధాత్ముడు పనిచేయునని కొందరు తలస్తారు. మరికొందరు ఆత్మ చేయునది వాక్యము ద్వారా చేయునని తలస్తారు. అయితే పరిశుద్ధాత్ముడు ఒక వ్యక్తి (Person) అని గ్రహించకపోవడంవలన ఈ గలిబిలి యున్నది. పరిశుద్ధాత్ముడు ఆదరణకర్తయని, అపొస్తలులను ఆయన సర్వసత్యములోనికి నడిపిస్తాడని యేసు ప్రభువు చెప్పాడు (యోహాను 16 : 13). దైవత్వంలో ఆయన మూడవ వ్యక్తి. ఆయనకు భౌతిక శరీరం లేకపోయినను, ఆయన ఒక వ్యక్తియే.

పరిశుద్ధాత్ముడు జరిగించిన రెండు సంగతులను మనం గమనించాలి. 1. ఆయన సత్యమును బయలు పర్చాడు, 2. ఆయన సత్యమును స్థిరపరచాడు. నేడు మనము బయలు పర్చబడి స్థిరపర్చబడిన సత్యాన్ని కలిగియున్నాము. యిది క్రీస్తు యొక్క ఆఖరి నిబంధనగా మనకీయబడినది. పాతనిబంధన కాలంలో భావాలను వ్యక్తపర్చడానికి

ఆత్మ వాక్యమును వినియోగించాడు (నెహెమ్యా 9 : 30). దేవుడు "ప్రవక్తల ద్వారా ఆత్మచేత సాక్ష్యము పలికిన" సంగతి గమనించుము. అయితే వారు వినకపోయిరి. ఇశ్రాయేలీయుల తత్వాన్ని వర్ణిస్తూ స్తెఫను "ముష్కరులారా, హృదయములను చెవులను దేవుని వాక్యమునకు లోపరచనొల్లని వారలారా, మీ పితరులవలె మీరును ఎల్లప్పుడు పరిశుద్ధాత్మను ఎదిరించుచున్నారు" అని వారిని గద్దించాడు (అపో. కా. 7 : 51). దేవుని ప్రవక్తలను ఎదిరించుట ఆత్మను ఎదిరించుటయే.

మానవుల యెడల ఆత్మ జరిగించే క్రియలన్నియు వాక్యము ద్వారానే జరిగించు ననునది సత్యము.

"వినుటవలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును" (రోమా 10 : 17). "నీ వాక్యము నన్ను బ్రదికించియున్నది; నా బాధలో ఇదే నాకు నెమ్మది కలిగించుచున్నది" (దా. కీర్త 119 : 50).

"మీరు క్షయ బీజమునుండి కాక, శాశ్వతమగు జీవము గల దేవుని వాక్యమూలముగా అక్షయ బీజమునుండి పుట్టింపబడినవారు" (1 పేతురు 1 : 23).

"అందుచేత సమస్త కల్మషమును, విస్తరించుచున్న దుష్టత్వమును మాని, లోపల నాటబడి మీ ఆత్మలను రక్షించుటకు శక్తిగల వాక్యమును సాత్వికముతో అంగీకరించుడి" (యాకోబు 1 : 21).

"...నిష్కపటమైన సహోదర ప్రేమ కలుగునట్లు మీరు సత్యమునకు విధేయులవుటచేత మీ మనస్సులను పవిత్ర పరచుకొనిన వారై యుండి, యొకని నొకడు హృదయ పూర్వకముగాను, మిక్కుటముగాను ప్రేమించుడి" (1 పేతు : 23).

"నేను మీతో చెప్పిన మాటలనుబట్టి మీరిప్పుడు పవిత్రులై యున్నారు" (యోహాను 15 : 3).

"సత్యమునందు వారిని ప్రతిష్ఠచేయుము; నీ వాక్యమే సత్యము" (యోహాను 17 : 17).

"సమస్త విధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యమును మీలో సమృద్ధిగా నివసింప నీయుడి" (కొల 3 : 16).

ఇంకా అనేక వాక్యాలు చూడవచ్చునుగాని, ఆత్మ యేమి చేయునో, దానిని ఆయన వాక్యము ద్వారా చేయునని తెలియ జేయుట కివి చాలును.

— B. B. జేమ్స్.

---

Regd. No. H/KD—45/KD.H.O.

*From*
SATYA WAKKU
P.O. Box. 80
KAKINADA-533 001

No.

To